క్లుప్తంగా

ఎస్సైని కలిసిన పీఆర్టీయూ నాయకులు



ధర్మసాగర్(వేలేరు): వేలేరు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హరితను పీఆర్టీయూ (టీఎస్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, వేలేరు మండల కేంద్రానికి చెందిన దండ కోమల్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఎస్సైని కలిసిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, వేలేరు సర్పంచ్ కాయిత మాదవరెడ్డి తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



శాయంపేట : మండల కేంద్రంలోని బీసీ కాలినీలో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ కాలిపోవడంతో ఐదురోజులుగా కరెంట్ అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానికులు ఉపసర్పంచ్ సుమన్‌కు తెలుపగా స్పందించిన ఆయన విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌పార్మర్‌ను తెప్పించారు. వర్షం కారణంగా వరద నీరు నిల్వ ఉండడంతో జేసీబీ, క్రేన్ సాయంతో ట్రాన్స్‌పార్మర్ బిగించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసి ఉపసర్పంచ్ సుమన్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైకి సన్మానం



ఎల్కతుర్తి: మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గోదారి రాజ్‌కుమార్‌ను ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం పర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఎస్సైకి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హింగె శివాజీ, నాయకులు అంబీర్ శ్రీనివాస్, కుడితాటి రాజు, సుకినె సంతాజీ, హింగె రాజేశ్వర్‌రావు, మోరె బాబురావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



ఎల్కతుర్తి: మండలంలోని ఇందిరానగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బొంకూరి భద్రయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా జెడ్పీచైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఏసీపీకి సన్మానం..



దామెర: ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కిషోర్‌కుమార్‌ను బీఆర్‌ఎస్ మండల నాయకులు బుధవారం మర్యాదపూరకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. మండల అధ్యక్షుడు రాము, వైస్‌ఎంపీపీ జాకిర్‌అలీ, మండల యూత్ అధ్యక్షుడు, పులుకుర్తి ఉపసర్పంచ్ రాజు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్ ఉన్నారు.

వినతిపత్రం అందజేత



పరకాల: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ నేషనల్ కమిషన్ సఫాయి కర్మచారి చైర్మన్ వెంకటేష్‌కు వినతిపత్రం అందించినట్లు అఖిల భారత్ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సోదా రామకృష్ణ తెలిపారు. ఆయనను కలిసిన వారిలో అఖిల భారత్ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ వాల్మీకి పాల్గొన్నట్లు తెలిపారు.

సెల్‌ఫోన్ల అందజేత

పరకాల: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తులకు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా స్థానిక పోలీసులు బుధవారం అందించారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పల్లెబోయిన తిరుపతి, కొక్కిస రమేష్‌లు కొద్ది రోజుల క్రితం సెల్‌ఫోన్లు పోగుట్టుకున్నారు. వారిద్దరు సీఈఐఆర్ అప్లికేషన్‌లో అప్లై చేసుకోగా బాధితులకు సీఐ వెంకటరత్నం సెల్‌ఫోన్లు అందించారు.

రోడ్లన్నీ జలమయం..



పరకాల : మత్తడి పోయడంతో ఉధృతంగా ప్రవహిస్తున్న పరకాల పెద్ద చెరువు

జిల్లా వ్యాప్తంగా బుధవారం జోరు వర్షం కురిసింది. గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగుతున్నాయి. గ్రామాల్లో మత్తడులు దుంకుతున్నాయి. పరకాల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయంగా మారాయి. కొన్ని చోట్ల ఇళ్ల గోడలు నెలమట్టమయ్యాయి. పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడగా ఆ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టారు. వాగుల ఉధృతిని పోలీస్ అధికారులు పరిశీలించి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, వాగుల వద్ద సాహసాలు చేయొద్దని సూచించారు.

- సాక్షి నెట్‌వర్క్



ఎల్కతుర్తి : నీటమునిగిన రోడ్డు



ఆత్మకూరు : నీట మునిగిన ఎంఆర్‌సీ భవనం



శాయంపేట : చెరువును తలపిస్తున్న రోడ్డు



ఆత్మకూరు : సబ్‌స్టేషన్‌లోకి చేరిన నీరు



పరకాల: వాగు పొంగడంతో పరకాల, కనపర్తి మధ్య నిలిచిపోయిన రాకపోకలు



పరకాల : కటాక్షపూర్ చెరువు మత్తడి ఉధృతిని పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి



ధర్మసాగర్ : సమ్మె చేస్తున్న జీపీ సిబ్బంది



ఎల్కతుర్తి : ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

ధర్మసాగర్: తమ డిమాండ్లు, సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ధర్మసాగర్ మండల అధ్యక్షుడు చల్లా మహేందర్ రెడ్డి, వేలేరు మండల అధ్యక్షుడు నోముల రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్న సిబ్బందిపై కక్ష సాధింపు చర్యలకు పాలపడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకటస్వామి, మహ్మద్ వాజీద్, రమేష్, రాపర్తి శ్రీకాంత్, బుచ్చిరాములు, మ్యాక వెంకటేష్, చింతల సాంబయ్య, ఏనుట్ల వీరన్న, కారోబార్ జగన్, వివిధ గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కమలాపూర్ : డిమాండ్ల సాధనకు సమ్మె బాట పట్టిన పంచాయతీ కార్మికులు బుధవారం వర్షంలో సైతం సమ్మె కొనసాగించారు. మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు అయిలయ్య, ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజయ్య, సలహాదారుడు స్వామి, నాయకులు భాస్కర్, అరుణ, ఎల్లస్వామి పాల్గొన్నారు.



కమలాపూర్ : నిరసన తెలుపుతున్న కార్మికులు

ఎల్కతుర్తి: తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు ఒంటికాలుపై నిల్చొని వినూత్న నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి గుడెల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు కుడితాటి రవీందర్‌రావు, నిమ్మల వెంకటేశ్వర్లు, స్వామిరెడ్డి, ఎర్రోళ్ళ సునీల్, కిష్టయ్య, సారయ్య పాల్గొన్నారు.

అవసరమైతేనే బయటికెళ్లాలి

శాయంపేట : మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దేవేందర్ సూచించారు. మండలంలోని కొప్పుల, ప్రగతిసింగారం గ్రామాల వద్ద గల చలివాగు బ్రిడ్జిలను, సూరంపేట గ్రామంలోని లోలెవల్ వంతెన ఉధృతిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వర్షాలకు వరదనీరు చేరి చలివాగు, చెరువులు మత్తడి పోస్తున్నాయన్నారు. ప్రజలు వాగు, చెరువుల వద్దకు వెళ్లొద్దని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొదన్నారు. ఆపద సమయంలో వెంటనే పోలీస్‌కు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



లోలెవల్ వంతెనను పరిశీలిస్తున్న ఎస్సై

ఉపాధిహామీ చట్టం రద్దుకు మోదీ కుట్ర



జెండాను ఆవిష్కరిస్తున్న వెంకట్రాములు

న్యూశాయంపేట: ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేశ్ ఆరోపించారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో బీకేఎంయూ హనుమకొండ జిల్లా ప్రథమ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎల్లేశ్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీకేఎంయూ జెండాను జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకటరాములు ఆవిష్కరించగా, ముఖ్యఅతిథిగా మల్లేశ్ మాట్లాడారు. సమావేశంలో నాయకులు కర్రె భిక్షపతి, లింగారెడ్డి, టీ.భిక్షపతి, లక్ష్మణ్, మునగాల భిక్షపతి, రాములు, ఓదెలు, తిరుపతి, రాజమణి, శంకర్ నాయక్, రమాదేవి, దీనా, స్వామి పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కేయూ క్యాంపస్: విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవడం సులువవుతుందని కాకతీయ యూనివర్సిటీ సీడీసీ డీన్, సైకాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ రాంచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈ సెమినార్ హాల్‌లో సైకాలజీ (రెగ్యులర్) విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు బుధవారం జరిగాయి. కార్యక్రమంలో కేయూ సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ మాలతి, డాక్టర్ సంపత్‌రెడ్డి, డాక్టర్ అల్ఫాకుమారి, డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. విద్యార్థులు ప్రవీణ్, ఆకాష్, రాజ్‌కుమార్, నగేష్, వినయ్, శశికుమార్ పాల్గొన్నారు.



ఫేర్‌వెల్ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



వెంకటేశ్ (ఫైల్)

దామెర: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని దమ్మన్నపేట్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన బండి వెంకటేశ్ (30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయానికి పెట్టుబడి, నూతన ఇళ్ల నిర్మాణం కోసం సుమారు 10 లక్షల అప్పు చేశారు. పంట దిగుబడి సరిగా రాకపోవడం, రోజురోజుకు అప్పులు పెరుగుతుండడంతో మనోవేదనకు లోనయ్యారు. కాగా మంగళవారం ఉదయం తీవ్ర మనస్థాపంచెందిన రాజేందర్ గడ్డి మందు సేవించాడు. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారుజామున రాజేందర్ మృతిచెందాడు. మృతుని తల్లి బండి సాంబలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

బాల్యమిత్రుల చేయూత..



ఐనవోలు: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందని రాజారపు రాజ్‌కుమార్ ఇటీవల మృతిచెందగా అతనితో పాటు వివేకానంద స్కూల్‌లో పదోతరగతి చదువుకున్న బాల్య మిత్రులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్‌కుమార్‌కు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా వారికోసం రూ.70 వేలు ఆర్థికసాయం అందించారు. బీరం దేవేందర్, శ్రీకాంత్, వనిత, దేవేందర్, రాంచందర్, అనిల్, రాజేష్, శిరీష తదితరులు ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

దామెర: విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని ఏఈ గుర్రం రమేష్ బుధవారం ప్రకటనలో కోరారు. వర్షాలు ఎడతెరిపిలేకుండా కురుస్తున్నందున్న తడిసిన కరెంటు స్తంభాలను, విద్యుత్ లైన్లు ఆనుకొని ఉన్న చెట్లను ముట్టుకోవద్దని సూచించారు. బట్టలు ఆరబెట్టే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తడిచేతులతో స్విచ్ బోర్డును, వాటర్ హీటర్ వాడకంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలను కరెంట్ వస్తువులకు దూరంగా ఉంచాలని సూచించారు. తడి చేతులతో విద్యుత్‌కు సంబంధించిన వస్తువులను ముట్టుకోవద్దని, కరెంట్ తీగలను తాకకుండా ఉండాలన్నారు. వర్షం, మెరుపులు, ఉరుములు వచ్చే క్రమంలో టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఆఫ్ చేసి ఉంచాలని, ఎలాంటి ప్రమాదం సంభవించినా వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

చెట్టుతీగలు తొలగించిన అధికారులు



ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభానికి తీగజాతి చెట్టుతీగలు చుట్టుకొని ప్రమాదరకంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం సాక్షిలో ప్రచురితమైన నిలువెత్తు నిర్లక్ష్యం.. పొంచిఉన్న ప్రమాదం కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. విద్యుత్ స్తంభానికి చుట్టుకున్న తీగలను తొలగించారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన సాక్షికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్కో గుడిసెకు రూ. 2000 వసూల్..

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారులో గుడిసెలు వేసుకునే వారిని నుంచి సీపీఐ నాయకులు ఒక్కో గుడిసెకు రూ. 2000 వసూళ్లు చేస్తున్నారని బాధితురాలు మామిడి రాజమణి ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గుడిసెలు వేసుకుంటే స్థలాన్ని ఇప్పిస్తామని, మందిని తయారు చేయాలని కొంతమంది సీపీఐ నాయకులు తన వద్దకు వచ్చి చెప్పారన్నారు. దీంతో తాను కొంత మంది నిరుపేదలను తీసుకొని పెద్దకోడెపాక రెవెన్యూ శివారులోని 633సర్వేనెంబర్‌లు గుడిసెవాసులు వేయించానన్నారు. సీపీఐ నాయకులు గుడిసెవాసుల వద్ద బోరు వేస్తామని చెప్పి ఒక్కో వ్యక్తి నుంచి రూ. 400 వసూల్ చేశారని, కాని పాత బోరునే మరమ్మతు చేయించారని అన్నారు. పెద్దకోడెపాక రెవెన్యూ శివారులో 1500 మంది గుడిసెలు వేసుకున్నారని, ఒక్కో గుడిసెకు రూ. 2వేలు ఇవ్వాలని సదరు నాయకులు డిమాండ్ చేయడంతో 200 మంది ఇచ్చారని ఆమె తెలిపింది. అక్రమ వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసెవాసులు పన్నాటి సరోజన, బాసాని రాధిక, దాసరి రాజమణి, బాసాని లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాధితురాలు రాజమణి

ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లిలో గల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పురుషోత్తమ మాసం(అధిక శ్రావణం) పురస్కరించుకొని స్వాతి నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి మూల మూర్తికి, గర్భాలయంలో ప్రతిష్ఠించిన లక్ష్మీనృసింహ స్వామి ధ్రువ మూర్తులకు పంచామృతాలతో అర్చకులు రవి, వంశీ, జయకృష్ణ ఆచార్యులు పంచసూక్త పఠనం చేస్తు అభిషేకం జరిపించారు. అనంతరం లక్ష్మి, నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి, వెంకటేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులకు కల్యాణం జరిపించారు. కల్యాణ దాతగా ఆత్మకూరు ప్రదీప్–అనూష దంపతులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, సర్పంచ్ కంజర్ల రమేష్, మార్నేని లక్ష్మణ్‌రావు– యాదలక్ష్మి, ఆత్మకూరు రాధాకృష్ణ–సుజాత దంపతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనృసింహ స్వామి

పత్తి పంటను రక్షించుకోవాలి

శాయంపేట : మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పత్తి చేనులో నీరు నిలిచి జాలువారే ప్రమాదం ఉంటుందని, పంటను రక్షించుకునేందుకు నీరు మళ్లించేలా కాల్వలు తీసుకోవాలని ప్రజ్వల్ ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన సూచించారు. మండలంలోని గట్లకానిపర్తిలో బీసీఐ రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. పత్తి చేనులలో నీరు అధికంగా నిల్వ ఉండడం వలన మొక్కలు వేరు నుంచి గాలి, పోషకాలను గ్రహించలేవని అన్నారు. ఆకులు పోషకాల లోపం వలన పసుపు రంగుకు మారిపోతాయన్నారు. నివారణకు మొక్కకిపై పాటుగా 19 19 19 ఎన్పీకే సూక్ష్మ పోషకాలను పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో బ్యాక్టీరియాల వలన మచ్చ తెగులు, వేరుకుళ్లు తెగులు, వడలు, తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు లీటర్ నీటిని సూడోమోనాస్ ఫ్లోరాసెన్స్ ఐదు గ్రాములు కలిపి భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు పెద్దిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బొమ్మకంటి పోశాలు, సదానందం, భాస్కర్, తిరుపతి, అశోక్, కుమారస్వామి, రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి

పరకాల: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో ప్రభుత్వం డబ్బా కొట్టుకోవడం తప్పా చేసిందేమి లేదని విమర్శించారు. భారీ వర్షాలతో జలమయమైన కాలనీలు, నేటమట్టమైన ఇళ్ల బాధితులను బుధవారం పరామర్శించారు. గడిచిన 9 ఏళ్ల బీఆర్‌ఎస్ పరిపాలనలో స్థానిక ఎమ్మెల్యే ఏ ఒక్కరికీ న్యాయం చేయలేదని ఆరోపించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తే నేడు వర్షాలకు ఇళ్లు నేలమట్టమై కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు ఉండేది కాదన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్, నాయకులు దుబాసి వెంకటస్వామి, పున్నం అశోక్ బలబద్ర రాజు, బండారి కృష్ణ, సురేష్, బొచ్చు సంపత్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.



ముంపు కాలనీని పరిశీలిస్తున్న భిక్షపతి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నడికూడ: మండల వ్యాప్తంగా మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకట్‌రత్నం సూచించారు. మండలంలోని నార్లపూర్ పెద్దచెరువు మత్తడి ఉధృతిని ఎంపీపీ మచ్చ అనసూర్యతో కలిసి పరిశీలించారు. గ్రామంలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున గ్రామస్తులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, చెరువులు, వరద ఉధృతి వద్ద సరదా చేయవద్దని అన్నారు. అత్యసర పరిస్థితుల్లో పోలీస్‌లను సంప్రదించాలన్నారు. ఉపసర్పంచ్ సదానందం, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్, వీరేశం, వీరస్వామిలు ఉన్నారు.



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న సీఐ

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భూ నిర్వాసితులు

పరకాల: గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఖమ్మంలో భూములు కోల్పోతున్న రైతులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో భూ నిర్వాసితులు ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. దేశానికి రైతు వెన్నెముక అంటూనే మరోవైపు హైవే రహదారుల పేరిటా ప్రభుత్వం బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేతో పరకాల డివిజన్‌లో సుమారు 200 మంది రైతులు భూములు కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు రాంచందర్ రావు, లక్కం వేణుగోపాల్, దిడ్డి నాగభూషణం, జనార్ధన్, సాంబయ్య, రఘు, సూర్యం, రవీందర్‌రెడ్డి, సంతోష్, రాజిరెడి తదితరులు పాల్గొన్నారు.

తోటల సాగుకు ప్రోత్సాహం

దామెర: పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనున్నట్లు హార్టీకల్చర్ అధికారి మధులిక బుధవారం ప్రకటనలో తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.